హైదరాబాదు ఎడిషన్

HYDERABAD EDITION

ఉదయం * హైదరాబాదు * బుధ వారం 30-4-1975

THE ANDHRA PATRIKA
Regd. H/ HD-231

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటము 62
సంచిక : 29
పుటలు : 4
వెల : 25 పైసలు

Sun Flower Seeds
ప్రొద్దుతిరుగుడు గింజలు
కొనబడును.
గోపాలకృష్ణ & కో
శివాలయం వీధి, విజయవాడ-1

శుభ సమయములకు
చక్కని బహుమతులు
ప్రతి బంగారు, వెండి
వగైరా పాత్ర పైగల
మా పేరు శ్రేష్ఠతకు
పవిత్రమానమకు
మీకు హామీ
బాపాలాల్ & కం.,
పాలు సేయువారు, తుంగ బజారు, విజయవాడ-3

ఆర్యభట అనుకున్నదానికన్న ఎక్కువకాలం పనిచేసే అవకాశాలు

(ఆంధ్ర పత్రిక ప్రత్యేకప్రతినిధి)

శ్రీహరికోట రోదసీ కేంద్రం, ఏప్రిల్ 30 : రోదసీలో ఏబయియంతంగా పరిభ్రమిస్తున్న తొలి భారతీయ ఉపగ్రహం నిన్న ఉదయం 9 గంటల 23 నిముషాలకి 148 భూప్రదక్షిణలు పూర్తి చేసింది. ఇప్పుడు మనకృత్రిమ ఉపగ్రహం పని చేస్తున్న తీరులను బట్టి ఆర్యభట అంతరిక్షంలో అనుకున్నదానికన్నా ఎక్కువ కాలం పని చేయగల అవకాశాలు వున్నాయని భారతీయ రోదసీ పరిశోధన సంస్థ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్. ధావన్ భావిస్తున్నారు.

ఏప్రిల్ 19న రష్యాలోని ఒక రోదసీ స్థావరంనుంచి ప్రయోగించబడిన యీ ఉపగ్రహం వెల్లూరు జిల్లాలోని మనరోదసీ కేంద్రం మీదుగా నిన్న పదవ రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు 49 సార్లు ప్రయాణం చేస్తూ అమూల్యమైన శాస్త్రీయ సమాచారం మొత్తం టేపు రికార్డు చేసి మొత్తం వినడానికి 600 నిముషాలు పడుతుందని ప్రొఫెసర్ ధవన్ అంచనాకట్టారు.

ఆర్యభట్ట మాస్కో మీదుగా వెడుతున్నప్పుడు కూడా 600 నిముషాల నిడివి గల సమాచారాన్ని అందజేసింది.

ఆర్యభట్ట విస్తృతి రోదసీలో మొత్తం 60 లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసింది.

ఆర్యభట్ట యిస్తున్న సమాచారం గనుక బాగితం మీద వ్రాసుకున్నట్లయితే సుమారు అయిదడుగుల ఎత్తున గుట్ట ఏర్పడుతుందని అంచనా.

తొలి భారతీయ ఉపగ్రహ ప్రయోగాన్ని దగ్గర నుండి పర్యవేక్షించి రష్యానుండి తిరిగి వచ్చిన శ్రీ ధావన్ మన కృత్రిమ ఉపగ్రహ పథకం అధికారి ప్రొఫెసర్ ఉడిపి రామచంద్రరావు, యిక్కడ రోదసీ కేంద్రానికి వచ్చి ఆర్యభట్ట పోకడను గమనిస్తున్నారు. విస్తృత ఉదయం యిక్కడకు వచ్చిన పత్రికా ప్రతినిధులు మదే శించి మాట్లాడుతూ ప్రొఫెసర్ ధావన్, 1978 నాటికి యిక్కడ కిలోల కొద్దుపరిమాణాలు అంటే 40 నుంచి 50 కిలోగ్రాముల బరువుగల ప్రయోగాత్మక ఉపగ్రహాన్ని (పేలోడ్) ప్రయోగించటంతో భారతీయ అంతరిక్ష యాన చరిత్రలో తొలి మలుపు రాగలదని శాస్త్రవేత్తలు భావిస్తున్నట్లు ఆయన అన్నారు

ప్రొఫెసర్ ధావన్, ప్రొఫెసర్ యు. ఆర్. రావు శ్రీహరి కోట రోదసీ కేంద్రం కేంద్ర అధికారి శ్రీ వై. జనార్దన రావు నిన్న రోదసీ కేంద్రంలో పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ మన ఉపగ్రహంలో వున్న సౌరఘటమాంతస్సు తయారీ అన్ని భాగాలు యిక్కడి యీ దేశపు పరిజ్ఞానంతోనే తయారైనాయని తెలియ చేశారు.

ఆర్యభట్ట కృత్రిమ ఉపగ్రహం భూమి చుట్టూ తిరుగుతూ వున్నప్పుడు నూటికి 40 వంతుల దూరం ఎండలోను, మిగతా 40 వంతుల దూరం నీడలోను వుండి తిరుగుతున్నదని కొద్ది రోజుల్లో ప్రయాణం చేసే దూరం యింకా ఎక్కువైతే యీ ఉపగ్రహం ఉనికి యింకా ఎక్కువ కాగలదనీ, శ్రీ ధావన్ సూచించారు. ఒక ప్రశ్నకు జవాబు చెప్పుతూ, ఉల్కాపాతం వల్ల యీ ఉపగ్రహానికి దెబ్బతగిలితే మాత్రం ప్రమాదమే నని అయితే అలా దెబ్బ తగిలే అవకాశాలు తక్కువనీ ఆయన తెలిపారు.

ఆర్యభట్ట అందించే సమాచారాన్ని టేప్ రికార్డ్ చేసి వెంటవెంటనే బెంగుళూర్‌కు అందజేస్తున్నారు. ఉపగ్రహం ఇంతవరకు చెప్పుకోతగ్గ యిబ్బందులకు లోనుకాకుండా సంతృప్తికరంగా పనిచేస్తున్నదని మరో ప్రశ్నకు ఆయన జవాబిచ్చారు.

ఎక్స్‌రే కిరణాలు ప్రసరించే నక్షత్రాలు వున్నట్లు, యీ మధ్యనే కనుగొన్నాము. అట్టి నక్షత్రం ఎక్స్‌రే కిరణాలు ప్రసరించే కొత్త నక్షత్రం మేరైనా మన ఆర్యభట సంకేతించగలిగితే అది ఒక ఘనకార్యం కాగలదని ప్రొఫెసర్ యు. ఆర్. రావు అన్నారు.

రెండు సంవత్సరాల క్రితం పరకు సేలం అడవి లాగావున్న మారుమూల ఎకరాల వైశాల్యం గల యీ శ్రీహరి కోట ద్వీపం యిప్పుడు భారతీయ అంతరిక్ష యాత్రకు నిచ్చెనలు వేస్తున్న బకోటగా, తయారైంది. ఒక కిలోమీటర్ పొడవు పది కిలోమీటర్లు వెడల్పుగల యీ ద్వీపం రాకెట్లనుకూర్చే కేంద్రాలలోను, వాటిని ప్రయోగించే స్థావరాలతోను విస్తారమైన రోడ్లతోను, 1200 కుటుంబాలు నివసించే కాలనీలోను ఒకవిన్న వింత లోకంగా కనిపిస్తున్నది.

ఈ కేంద్రం నుంచి తుంబా కేంద్రంలో తయారైన రాకెట్లు అంతరిక్షంలోకి ప్రయోగిస్తున్నారు. ఉపగ్రహాన్ని ప్రయోగించ గల నాలుగంచెల స్థాయి రోహిణి రాకెట్టు బహుశా 1980 నాటికి చిన్న కృత్రిమ ఉపగ్రహాన్ని ప్రయోగించవచ్చు.

ఆర్యభట యిచ్చిన సమాచారం మదింపుకి కొన్ని మాసాలు పడుతుంది. వాటిఫలితాలాపై వెంటనే చెప్పలేం లేదులని శ్రీ ధావన్ చెప్పారు.

అంతరిక్ష సమాచారం విషయంలో మనము, సమితి సభ్య దేశాలైన ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్ మొదలగు దేశాలతో సహకరిస్తున్నామని ఆయన తెలిపారు.

ఇక్కడ శ్రీహరికోట నుంచి మాస్కోకు సమాచారం మైక్రోవేవ్ సహాయంతో, మద్రాస్, బొంబాయి, లండన్‌ల మీదుగా సంపుతున్నట్లు ఆయన చెప్పారు.

రోదసీలోకి సంపే ఉపగ్రహాల ద్వారా భూమి మీద వనరులకు సంబంధించిన సమాచారాన్ని మనం కనిపెట్టగల అవకాశాలున్నాయి. భూమిమీద సర్వే ద్వారా పది సంవత్సరాలు పట్టే వనరుల అన్వేషణ ఆర్యభట లాంటి కృత్రిమ ఉపగ్రహం ద్వారా కొన్ని గంటలలోనే తెలుసుకోగల అవకాశాలు మున్ముందు వస్తాయని ప్రొఫెసర్ ధావన్ సూచించారు.

భూమినుంచి 593 కిలో మీటర్ల సగటు దూరంలోగల ఆర్యభటను అదే ఎత్తుగల కక్ష్యలో వుంచినందువల్ల అయస్కాంత, అయనావరణ పరిధులలో దాని ఉనికి, మనగడ దృఢంగా వుండ గలవని డా. యు. ఆర్. రావు మరో ప్రశ్నకు సమాధానం చెప్పారు.

ఆర్యభటకు భూమిమీద నుంచి అవసరమైతే మూడురకాల ఆదేశాలు పంపి పని చేయించగలము కాని అది సవ్యంగా పని చేస్తూంటే మాత్రం ఈ ఆదేశాలు యివ్వము. ఇప్పుడు ఎట్టి ఆదేశాలు లేకుండానే ఆర్యభటను తిరుగనిస్తున్నాము అని పారు [illegible]

పరీక్షా ఫలితాల రద్దుతో రద్దయిపోయిన పెళ్లి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 29: భారీ యెత్తున కాపీకొట్టడం జరిగినదనే కారణంతో ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రకటించిన ఇంజనీరింగ్ పరీక్షా ఫలితాలను తిరిగి రద్దు చేయడంతో పరీక్షలలో ఉత్తీర్ణుడయిన విద్యార్థికి కుదిరిన వివాహం కూడా రద్దయిపోయింది!

ఇంజనీరింగ్ పట్టభద్రుడయినాడనే సంతోషంతో ఆవిద్యార్థికి రు. 50 వేల కట్నంతో పిల్లనిచ్చేట్లుగా వివాహం - ఖాయమయింది. పరీక్షలు రద్దయినట్లుగా పత్రికలలో వార్తలు చూచిన ఆ వధువు బంధువులు వెంటనే తమ నిర్ణయాన్ని మార్చుకుంటూ విద్యార్థి బంధువులకు తెలియ జేశారు.

ఈ విషయాన్ని నేడు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ పింగళి జగన్మోహనరెడ్డి పత్రికా విలేఖరులకు తెలియ చేస్తూ ఆ విద్యార్థి వచ్చి తనగోడు చెప్పుకున్నాడనీ, చేయగలిగినదేమీ లేదని తాము జవాబిచ్చామనీ అన్నారు.

పరీక్షా ఫలితాల ప్రకటన ఆధారంగా దొరికిన ఉద్యోగాన్ని ఆ వెంటనే పోగొట్టుకున్న మరొక విద్యార్థిని గూర్చి కూడా ఆయన ఈ సందర్భంలో చెప్పారు.

హైదరాబాదు, ఏప్రిల్ 29: ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి సాయంత్రం విశాఖపట్నం నుంచి హైదరాబాదుకు విమానంలో తిరిగి వచ్చారు.

ప్రొఫెసర్ ఎం. ఎం. తాకీఖాన్ రచించిన 'హోమోజెనస్ కెటాలిసిస్ బై మెటల్ కాంప్లెక్స్' అనే గ్రంథావిష్కరణ సందర్భంలో ఆంధ్ర 28 న నిజామ్ కాలేజీలో ఏర్పాటు చేయబడిన అధ్యాపక సదస్సులో హైదరాబాదులో కొత్తగా ప్రారంభం అవుతున్న కేంద్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ గుర్‌బక్స్ సింగ్ ప్రసంగించారు.

నేడేవియత్నాం యుద్ధ విరమణ ప్రారంభం?

సైగాన్, ఏప్రిల్ 29 : జనరల్ మిన్ అధ్యక్షతన దక్షిణ వియత్నాంలో ఏర్పాటైన కొత్త ప్రభుత్వం తాత్కాలిక విప్లవ ప్రభుత్వంతో యుద్ధ విరమణ విషయంలో సూత్రప్రాయంగా అంగీకారానికి వచ్చిందని సైగాన్ ప్రభుత్వ వర్గాలు యివాళ వెల్లడించాయి.

ఉపాధ్యక్షుడు 'గుయెన్‌వాన్ హువాయెన్ ఇవాళ యిక్కడి ప్రభుత్వాధికారులతో చర్చలు జరిపిన సందర్భంగా రేపటి నుండి యుద్ధ విరమణకు సూత్రప్రాయమైన అంగీకారం కుదిరిందని ఈ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, విప్లవ ప్రభుత్వ వర్గాలు ఈ విషయాన్ని యింకా ధృవీకరించటం లేదు.

అమెరికన్లు 24 గంటల లోపున దేశం [illegible]

దోహదం జరుగుతుందని కొత్త ప్రధాని వ్యువాన్‌హూవు చేసిన అభ్యర్థనను పురస్కరించుకొని అమెరికన్లు సైగాన్ నుండి తరలి పోతుండగా యుద్ధ విరమణ అంగీకారం వార్త వినవచ్చింది.

హుజూరాబాద్ వైద్య సిబ్బంది కార్యవర్గం

హుజూరాబాద్, ఏప్రిల్ 28 : ఇటీవల హుజూరాబాద్ శాఖ వైద్య సిబ్బంది సర్వ సభ్య సమావేశంలో కొత్త సంవత్సరానికి క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షురాలు :— శ్రీమతి పి. సారాబాయి, ఉపాధ్యక్షులు—శ్రీ జోసేమియా, కార్యదర్శి శ్రీ మహమ్మద్ ఖాన్ ఆలీ, సహాయ కార్యదర్శి శ్రీమతి వి. పుష్పేశ్వరమ్మ, కోశాధికారి శ్రీ [illegible]

ఆర్థిక అసమానతల తొలగింపే కామన్వెల్త్ కర్తవ్యం: శ్రీమతి గాంధీ

కింగ్‌స్టన్, ఏప్రిల్ 29: ఆర్థిక అసమానతల తొలగింపుకు కామన్వెల్త్ దేశాలు నడుం కట్టాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఇక్కడి ప్రారంభమైన కామన్వెల్త్ అధినాయకుల సమావేశంలో ఉద్బోధించారు.

వర్ణ విచక్షణను రూపు మాపే విషయంలో సమాన లక్ష్యంతో పని చేసిన కామన్వెల్త్ దేశాలకు ఆర్థిక అసమానతల తొలగింపు విషయంలో నిర్దిష్ట మైన చర్యలు తీసుకోవటం సాధ్యమేనని, ప్రస్తుత సమావేశంలోనూ, భవిష్యత్ సమావేశాలలోనూ కామన్వెల్త్ దేశాలు ఈ సమస్యపై దృష్టి కేంద్రీకరించాలనీ ప్రధాని అన్నారు.

కొత్త యుగపు సవాళ్ళను, పాతకాలపు భావాలు, ఆలోచనలు పరిష్కరించజాలవనీ, మరింత అనుకూల వైఖరి, ప్రయోజనకరమైన చర్యలు చెప్పుకోదగిన ఫలితాలు అవసరమనీ, కామన్వెల్త్ సంకుచిత భావాలకు అతీతంగా ఈ విషయాలపై నూతన దర్శకం కావాలనీ ప్రధాని అన్నారు.

సమావేశానికి హాజరైన 33 దేశాల కామన్వెల్త్ ప్రధానులకు, అధినాయకులకు అతిథేయ దేశమైన జమైకా నక్షత్ర జమైకా ప్రధాని సైకేల్ మాన్లీ స్వాగతం చెప్పారు.

అతరువాత ప్రధాన లాంఛనాల్ని లాంఛనంగా ప్రసంగించారు.

శ్రీమతి గాంధి తమ ప్రసంగంలో కామన్వెల్త్ ప్రాధాన్యతను ప్రశంసిస్తూ, పండిట్ నెహ్రూ కామన్వెల్త్ మొదటి స్వరూపాన్ని మార్చి ప్రస్తుత స్వరూపాన్ని సమకూర్చారనీ, భారత్ సర్వతంత్ర స్వతంత్ర రాజ్యమైనా, కామన్వెల్త్‌తో తన సంబంధాలు కొనసాగిస్తున్నదని అన్నారు. కామన్వెల్త్ స్వరూపం మారటం వల్లనే వివిధ రకాల ప్రభుత్వాలు సునాయాసంగా చేరువ కాగలిగాయని ఆమె అన్నారు..

కింగ్ స్టన్ సమావేశం కామన్వెల్త్ దేశాల మధ్య మరింత సహకారానికి దారి తీయగలదన్నే ఆశాభావాన్ని ఆమె వెల్లడించారు.

శ్రీమతి గాంధి తమ ప్రసంగంలో యిక్కడి మూడు, పాడ్యపెట్టే నాలుగు ప్రెస్ - ప్రజల అగవాట్లను ప్రస్తావించారు. సమావేశంలో ఆర్టిబిషప్ మకారియోస్ పాల్గొంటున్నందుకు ఆమె హర్షం ప్రకటించారు.

క్రొత్తగా కామన్వెల్త్‌లో చేరిన గ్రెనెడాకు ఆమె స్వాగతం పలికారు.

శ్రీమతి గాంధి తమ ప్రసంగంలో, అధికార రాజకీయాలను గురించి ప్రస్తావించి, రాజకీయాలంటే అధికారాన్ని సంపాయించటం నిలబెట్టుకోటం, చలాయించటం అనే దృక్పథం ఒకటి కనిపిస్తున్నది కాని నా దృష్టి వేరు. రాజకీయాలంటే అధికారమూ కాదు. సంపదలూ కావు. భయాన్ని, లేమినీ, ఆర్థిక సంబంధాల ప్రస్తుత వ్యవస్థ అన్యాయమైనదీ, అసమర్థమైనదీ అన్నారు.

కామన్వెల్త్ సెక్రటరీ జనరల్ శ్రీ అర్నాల్డ్ స్మిత్ ప్రసంగిస్తూ ప్రపంచ ఆర్థిక సంబంధాల ప్రస్తుత వ్యవస్థ అన్యాయమైనదీ, అసమర్థమైనదీ అన్నారు.

ఎన్నికల విధానంలో కొన్ని మార్పులు: ప్రభుత్వ సమ్మతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 : ఎన్నికల విధానంలో కొన్ని మార్పులు చేయటానికి ప్రభుత్వం తాత్కాలికంగా అంగీకరించింది. ఈ మార్పులు గుజరాత్ ఎన్నికలకు వర్తించవు.

ఇవాళ జరిగిన ప్రభుత్వ, ప్రతిపక్ష నాయకుల సమావేశంలో అభ్యర్థి ఎన్నికల ఖర్చు పరిమితిని పెంచాలనే సూచనను ప్రతిపక్షాలు గట్టిగా తిరస్కరించాయి. ఈ విషయంపై మరికొంత చర్చ జరిగే వరకూ యథాతథస్థితి కొనసాగాలని ప్రతిపక్షాలు అభిప్రాయ పడ్డాయి.

ప్రభుత్వం యిప్పు డంగీకరించిన మార్పులకు రాజ్యాంగాన్ని కానీ, చట్టాన్ని కానీ సవరించ నవసరం లేదు. ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా, లేక నిబంధనల సవరింపు ద్వారా ఈ మార్పులు చేయ వచ్చు.

గుర్తింపబడిన రాజకీయ పక్షాలకు వోటర్ల జాబితా ప్రతులు యిస్తారు.

పోలింగు, కౌంటింగు ఏజెంట్లను నియమించే ఫారాలను అభ్యర్థులందరికీ ఉచితంగా యిస్తారు. బ్యాలట్ పత్రం యిచ్చేటప్పుడు కౌంటర్ ఫాయిల్‌పై వోటరు సంతకం లేక వేలి ముద్రను తీసుకునే పద్ధతికి స్వస్తి చెప్పటానికి ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. పోలింగ్‌బూత్‌ల సంఖ్యను పెంచటానికి కూడా తాత్కాలికంగా అంగీకరించటం జరిగింది.

ప్రభుత్వం పక్షాన ఈ సమావేశానికి హాజరైన వారిలో శ్రీయుతులు జగజీవన్ రాం, స్వర్ణ సింగ్, దీక్షిత్, రఘు రామయ్య తదితరులు వున్నారు.

జుల్మానాలనుంచి రైల్వే సిబ్బందికి జీతాలు

బిలాస్‌పూర్, ఏప్రిల్29 : దక్షిణ మధ్య రైల్వే బిలాస్‌పూర్ డివిజన్‌లో సిబ్బంది జీతాలు టికెట్‌లేని ప్రయాణికులవద్దనుంచి వసూలుచేసిన జుల్మానాలు, ఇతర చార్జీల నుంచి చెల్లించబడుతున్నట్టు రైల్వే ప్రతినిధి ఒకరు చెప్పారు.

ప్రతినెలా సగటున రు. 140 వేలు వసూలవుతున్నదని ఇది ఈ డివిజన్ సిబ్బంది వేతనం జీతాల బిల్లుకంటె రు. 4 వేలు అధికమని ఈ ప్రతినిధి వివరించారు.

రిపబ్లిక్ ఫోర్జ్ యం. డి. గా శ్రీ జి. కె. రెడ్డి

హైదరాబాదు, ఏప్రిల్ 29 : పబ్లిక్ వర్క్స్ శాఖ నీటి పారుదల విభాగం మూసారిం పెండింగ్ ఇంజనీరు శ్రీ జి. కె. రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ రంగ పరిశ్రమ రిపబ్లిక్ ఫోర్జ్ మేనేజింగ్ డంరెక్టరుగా నియమింపబడ్డారు. మే 1వ తేదీ నుంచి రెండు సంవత్సరాలు ఆయన ఈ పదవిలో వుంటారు.

సిక్కిం విలీనాన్ని గుర్తించబోమని చైనా ప్రకటన

పెకింగ్, ఏప్రిల్ 29 : భారత్ "అక్రమంగా సిక్కింను కలిపివేసుకోవడాన్ని" చైనా ఎంతమాత్రం గుర్తించబోదని నే డిక్కడ ఒక ప్రభుత్వ ప్రకటనలో తెలుపబడింది.

"భారతీయ సామ్రాజ్య వాదానికి తెరచాటు యజమాని సోవియట్ రిజిజనిస్టు సాంఘిక—సామ్రాజ్య వాదం" అని ఆరోపించింది.

హైదరాబాద్ జూకి 2 తెల్లని ఖడ్గమృగాలు

హైదరాబాదు, ఏప్రిల్ 29: బహుద్దూర్‌పురాలోని నెహ్రూ జంతు ప్రదర్శనాలయానికి ఒక వారం రోజులగా దక్షిణాఫ్రికానుంచి రెండు తెల్లని ఖడ్గమృగాలు వస్తాయని ప్రదర్శనాలయాధికారి శ్రీ ఫ్రెడ్రిక్ మార్ నేడిక్కడ చెప్పారు.

మే 6 వ తేదీన ఏప్రిల్ రకణమంత్రి సమావేశపై వన్య ప్రాణి సంపదప్రదర్శిని గురించి పరిశీలించబడుతుందని ఆయన చెప్పారు.

జీవితబీమాసంస్థచేమార్చిలో రూ. 1224 కోట్ల వ్యాపారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: జీవిత బీమా సంస్థ 1975 మార్చి మాసంలో క్రొత్తగా 451970 పాలసీలు జారీ చేయడంద్వారా 1244 కోట్ల 13 లక్షల నిలువ మేరకు వ్యాపారం సాధించింది. ఇందులో రూ.2 కోట్లు, 62 లక్షల మేరకు విదేశాలలో చేసిన వ్యాపారం కూడా చేరి ఉన్నది.

వేతనాల హెచ్చింపు సవ్యంగా లేకపోతే సమ్మె: రాష్ట్ర ఎన్. జి. ఓ. ల ఆలోచన

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 29: వచ్చే పది రోజులు గడ్డు కాలం అని, ఈ పది రోజుల్లో వేతనాల హెచ్చింపును గురించి ప్రకటన వెలువడుతుందని, వేతనాల హెచ్చింపును గడచిపోయిన తేదీ నుండి అమలుపరచాలని, వెంటనే జీవ ఇవ్వాలని లేని పక్షంలో ఎన్. జి. ఓ.లు పీఠికెక్కి ఆందళన చేయాల్సి వస్తుందని రాష్ట్ర ఎన్. జి. ఓ.ల సంఘాధ్యక్షుడు శ్రీ ఐ. బి. రామకృష్ణారావు ఒక సభలో హెచ్చరించారు.

ఆయన సమ్మెకు ప్రాముఖ్యతను వివరిస్తూ సమ్మెలు తక్షణ ఫలితాలను తెచ్చి పెట్టనప్పటికీ అవి సంస్థ సమైక్యతను సంఘ భావాన్ని, బలాన్ని నిరూపిస్తాయని చెప్పారు.

తనను తిరిగి ఉద్యోగంలో చేర్చుకోడం చాలిన కనీస వేతనాన్ని ఇవ్వాలని ఆయన సూచించారు.

ప్రొద్దుటూరు తాలూకా ఎన్. జి. ఓ.ల సంఘాధ్యక్షుడు శ్రీ పి. వి. రమణయ్య అధ్యక్షత వహించారు.

జిల్లా ఎన్. జి. ఓ.ల సంఘాధ్యక్షుడు శ్రీ కర్ర రామమూర్తి, ఉపాధ్యక్షుడు శ్రీ మహమ్మద్ రహంతుల్లా, జిల్లా కన్వీనరు శ్రీ పి. సుసందనరావు ప్రసంగించారు.

శ్రీ పి. వి. రమణయ్య శ్రీ బి. బి. రామకృష్ణారావుకు శాలువా రు. 116 పర్సు ఇచ్చి సన్మానించారు. పదవీ విరమణ పొందిన జిల్లా సంఘాధ్యక్షుడు శ్రీ కర్ర రామమూర్తిని కార్యదర్శి శ్రీ కె. లింగారెడ్డి శాలువ, రు. 116 పర్సు ఇచ్చిసన్మానించారు.

ప్రారంభంలో తాలూకా ఎన్. జి. ఓ.ల సంఘం కార్యదర్శి శ్రీ కె. లింగారెడ్డి స్వాగతం పలికారు.

ఇరువురు కార్యదర్శి వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

రాజధానిలో నీటి ఎద్దడి ఉండదు: అధికారుల అంచనా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 29: విద్యుత్ ప్రసార లోపాల వలన అప్పుడప్పుడూ తాత్కాలికంగా కలిగే అవరోధాలు మినహాయించితే ప్రస్తుత వేసవిలో రాజధానిలో మంచినీటి ఎద్దడి అనేది వుండబోదని ప్రభుత్వప్రతినిధి ఒకరు నేటికుడ ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

తలకు 40 గాలన్ల చొప్పున నంటనగరంలోనూ, పరిసర ప్రాంతాలలోనూ వున్నదాదాపు 20 లక్షల పౌరులకు మంచినీరు అవసరమవుతుంది. అంచనా వేయగా, ప్రస్తుత పరిస్థితులలో సుమారు 20 గాలన్లు చొప్పున ప్రభుత్వం సరఫరా చేయగలుగుతున్నది. ఇందులోనుండి ఉస్మాన్ సాగర్ నుంచి 230 లక్షల గాలన్లు, హిమాయత్ సాగర్‌నుంచి 210 లక్షల గాలన్లు, మంజీరనుంచి 150 లక్షల గాలన్లు, నీరు సేకరించడం జరుగుతున్నదనీ, పరిశ్రమలకు 60 లక్షల గాలన్లు పోగా మిగిలిన 530 లక్షల గాలన్లు నీరు ఎలాంటి అంతరాయం లేకుండా అందరికీ పంపకం జరుగుతున్నదని అయన చెప్పారు. ఇందులో స్వల్పంగా మార్గమధ్యంలో పైపులు సరిగా లేక వృథా అయ్యేనీరు కూడా లేకపోలేదు.

మామూలుగా ఈ కాలంలో వుండే నీటి మట్టంకంటే హిమాయత్‌సాగర్ మూడడుగులు తగ్గినదనీ, అయితే ఉస్మాన్‌సాగర్‌లో నీటిమట్టం ఒకటిన్నర అడుగులు ఎక్కువ వున్నదనీ ఆవిధంగా కొంతవరకు భర్తీ అయి, ఇబ్బంది లేకుండా వున్నదని ప్రభుత్వ ప్రతినిధి సేల్కొంటూ, బల్క్ ఆఫరుపరకు కష్టం లేకుండా పరిస్థితి సాధ్యమైనంత కొనసాగుతుందిగానీ, ఆగస్టులో మటుకు కొంత ప్రత్యేక కృషి జరిపి, రిజర్వాయర్లలోని అడుగునీరు తోడి సరఫరాచేయవలసి వుంటుందనీ అన్నారు. మొత్తంపైన గత సిదాది కంటే మెరుగుగా వుంటుందనీ, క్లిష్టంగా వుంటుందనే భయం లేదని అయన అభిప్రాయపడుతున్నారు.

సుంజీరా రెండవ దశ రెండున్నర ఏళ్లలో పూర్తవుతుందని అంచనా వేస్తున్నట్లు, అయన సేల్కొన్నారు. అందుకుగల్గు ప్రకారం జరిగితే, 1977 ఆఖరుకు రాజధాని మహానగర అవసరాలకోసం 945 లక్షల గాలన్ల నీరు అందుబాటులో వుంటుంది.

గుజరాత్ జనతా ఫ్రంట్‌కు జయప్రకాశ్ పూర్తి మద్దతు

అహ్మదాబాద్, ఏప్రిల్ 29 : గుజరాత్ శాసన సభకు జరుగనున్న ఎన్నికలలో పోటీ చేయటం కోసం లోక్ సంఘర్ష సమితి ఏర్పాటు చేసిన జనతా ఫ్రంటుకు శ్రీ జయప్రకాశ్ నారాయణ తమ పూర్తి మద్దతు ప్రకటించారు.

జనతా ఫ్రంటుకు చెందిన అభ్యర్థులు మాత్రమే ఎన్నిక అయ్యేటట్లు చూడవలసినదిగా ఆయన ప్రజలను కోరారు.

జనతా ఫ్రంట్ అభ్యర్థులకు ఒక ఎన్నికల చిహ్నం ఏర్పాటు చేసుకునే విషయమై ఎటువంటి వివాదంగాని లేదనీయ వద్దని ఆయన హెచ్చరించారు. ఇంతకుముందు సాధించబడిన ఐక్యతకు హాని కలుగచేయగల ఏ పనీ చేయరాదని, యీ సాయంత్రం యిక్కడ ఏర్పాటు చేయబడిన బహిరంగ సభలో మాట్లాడుతూ శ్రీ జయ ప్రకాశ్‌నారాయణ కోరారు.

ప్రతిపక్షాల మధ్య ఐక్యత సాధించటంలో యింతవరకు జరిగిన కృషికి ఆయన హర్షం వెలిబుచ్చారు. జనతా ఫ్రంట్ ఎన్నికలలో పోటీ చేయగా, లోక్ సంఘర్ష సమితి సంపూర్ణ విస్తృతంకోసం సహకరించగలదని ఆయన అన్నారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ నేడు యిక్కడికి చేరుకున్నమీదట, జనతా ఫ్రంటు ఏర్పాటును గురించి దాని కార్యకలాపాలను గురించి శ్రీ మొరార్జీ దేశాయ్‌తోను, లోక్ సంఘర్ష సమితి నాయకులతోను చర్చలు జరిపారు.

మహారాష్ట్రలో విద్యుత్ కోత

బొంబాయి, ఏప్రిల్ 29 : మహారాష్ట్రలోమే1నుండిపరిశ్రమలకు చేసేవిద్యుత్ సరఫరాలో 50—54 శాతంకోత విధింపబడుతుందని రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి శ్రీ యు. ఎన్. గైక్వాడ్ నేడిక్కడ ప్రకటించారు.

ప్రకటన

ఆంధ్రపత్రిక మే 1వ తేదీ సంచిక ఎక్కువ పుటలతో వెలువడును. వెల 35 పైసలు.

మేనేజరు,
ఆంధ్ర పత్రిక.

సిరమైన శాంతికోసం పాకిస్తాన్ కృషి: శ్రీమతి గాంధికి భుట్టో సమాధానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 : అందరి పరిగణన పొందిన శాంతియుత సహ జీవన సూత్రాలు ప్రాతిపదికగా దక్షిణాసియాలో న్యాయమయిన స్థిరమయిన శాంతికోసం పాకిస్తాన్ తన కృషిని కొనసాగించగలదని పాకిస్తాన్ ప్రధాన మంత్రి శ్రీ భుట్టో, భారత ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి మార్చి 20వ తేదీ వ్రాసిన లేఖకు ఇచ్చిన సమాధానంలో తెలియజేశారు.

ఇటీవలనే ఈ సమాధానం పంపబడినట్లు రేడియో పాకిస్తాన్ తెలియజేసింది.

అమెరికా అణు ధాన్ సబ్మరైన్ నిషేధం తొలగింపుకు భారత్‌కు గల భయమంతేపోలు సమర్థనీయం గా వ వ అందరూ శ్రీ భుట్టో స్పష్టం చేసినట్లు, ఈ రేడియో వివరించింది.

ఈ ప్రాంతంలో శాంతి నెలకొనడానికి పాకిస్తాన్ స్వైచ్ఛ పాలనం పటిష్టం గావించడం అవసరమని శ్రీ భుట్టో వాదించినట్లు తెలుస్తున్నది.

సిమ్లా వప్పందం మాత్రాలకు, పరిధికి లోబడి కాశ్మీరు తగాదా పరిష్కారం ఆవశ్యకత కలదని కూడా అందులో సూచించారు.

సత్భావంతో సాగించే ప్రచారం నిలిపివేయాలని శ్రీమతి గాంధి తమ లేఖలో చేసిన సూచనలో శ్రీ భుట్టో ఏకీభవించారు.

ఎండు మిరప కాయల ధర కిలో రు. 20 లు

హైదరాబాదు, ఏప్రిల్ 29 :

ఉస్మాన్‌గంజ్‌లో ఎండు మిరపకాయల ధర కిలో రు. 20 లకు పెరిగిపోయింది. రంగల్ ప్రాంతంనుండి జంటనగరాలకు సరుకు రావడం, గుంటూరు తదితర జిల్లాలకు సరుకుపోలా వుండటము, రైతులు స్థిత పంట నందించడానికి పూనుకోవడం, ఎండు సిరపకాయల ధర మరీతంగా పెరిగి పోవడానికి కారణాలుగా చెప్పబడుతున్నవి.

న్యూయార్క్ మార్కెట్

న్యూయార్క్, ఏప్రిల్ 29 :

నోపెనింగు	46.25
క్లోజింగు	46.40

గోధుమలమ్మే రైతులకు బోనస్

చండీగఢ్, ఏప్రిల్ 29 : అధిక సంఖ్యలో లాభి గోధుమలు విక్రయించే రైతులకు క్వింటాల్‌కు రు. 8వ బోనసు యివ్వడానికి నిర్ణయించినట్లు పంజాబ్ ప్రభుత్వం ప్రకటించింది.

"ఓ రంగుల రామచిలుకా
ఓటురాజే బంగారు గిలకా
ఓ బూటకాల బుట్టోడా
ఏందయ్యా నీ గాడువా—
కడుపుబ

గంటల పంచాంగం

శ్రీ రాక్షస నం. చైత్ర బహుళ పంచమి 1975 ఏప్రిల్ 30 బుధవారం బహుళ పంచమి సా. 7—40, మూల సా. 2—27, వర్జ్యం ప. 12—48 ల 2—27 కు. వర్జ్యం రా. 12—38 ల 2—20 కు.

1975 మే 1 గురువారం బహుళ షష్ఠి రా. 8—38, పూర్వాషాఢ సా. 3—54, వర్జ్యం రా. 12—36 ల 2—20 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
పరవరయుపకారము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయు కునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ రాక్షస నం. చైత్ర బహుళ పంచమి. బుధవారం

ఒరిస్సాతో ఒప్పందం

రాష్ట్రం ఇప్పుడు తీవ్రమైన విద్యుచ్ఛక్తి కొరతను ఎదుర్కొంటున్న పరిస్థితిలో విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ రాజారాం భువనేశ్వర్ వెళ్ళి ఒరిస్సా ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకు రాగలగడం విశేషమనే అనాలి. ఈ ఒప్పందం ప్రకారం ఒరిస్సా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు రోజుకు ఒక కోటి యూనిట్లు చొప్పున జూన్ ఆఖరు వరకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి అంగీకరించింది. అంతేగాక తమకుమిగులుగా వుండే విద్యుత్తులో కొంత ఆంధ్ర ప్రదేశ్‌కు ఇవ్వడానికి కూడా ఒరిస్సా సంసిద్ధత చూపింది. విద్యుత్తుకు సంబంధించినంతవరకు ఈ ఒప్పందం వల్ల మనకు కొంత వెసులుబాటు కలగడంతోబాటు గత ఆరు నెలలుగా బలిమెల జలాశయం నీటి సరఫరా గురించి ఉభయ రాష్ట్రాల మధ్య నడుస్తున్న వివాదం కూడా ఇంతటితో పరిష్కారమయినట్లే భావించాలి. బలిమెల జలాశయం నుంచి మన వాటా నీటిని కాలువల మరమ్మతు దృష్ట్యా జూన్ వరకూ విడుదల చేయడం సాధ్యంకాదని చెప్పినప్పటికీ మన వాటా జలాలతో ఉత్పత్తి అయే 6.5 మిలియన్ యూనిట్ల విద్యుత్తు గాక అదనంగా 3.5 మిలియన్ యూనిట్లు ఇవ్వడానికి ఇప్పుడు ఒరిస్సా అంగీకరించడంవల్ల నీటి సరఫరా ఆపినందువల్ల కలిగిన నష్టంకన్నా లాభమే ఎక్కువ ఒనగూడినట్లు స్పష్టమవుతోంది.

ఇప్పుడు ఒరిస్సా సరఫరా చేసే విద్యుత్తు, కొత్తగూడెం కేంద్రంలో మరమ్మతు అయి తిరిగి పని ప్రారంభించిన యంత్రాల వల్ల లభించే విద్యుత్తు, నెల్లూరు దర్మల్ కేంద్రం సన్నయిచేసే విద్యుత్తు ఇవన్నీ లెక్కలోకి తీసుకుంటే 350 మెగావాట్లకు పడిపోయిన విద్యుదుత్పత్తి త్వరలో 600 మెగావాట్లకు పెరుగుతుందనీ, రాష్ట్రంలో పరిస్థితి కొంత మెరుగు కావచ్చునని శ్రీ రాజారామ్ అన్నారు. అయితే మన రాష్ట్రానికి 750 మెగావాట్ల వరకూ విద్యుత్తు అవసరమనీ, ఉత్పత్తి 600మె.వా.కు పెరిగినా 150మె.వా.వరకూ ఇంకా కొరత వుంటుంది కనుక కోత తప్పదనీ ఆయనే అంగీకరించారు. జూన్ ఆఖరు వరకూ ఎలాగో విభాయించుకోగలమనుకున్నా ఆ తర్వాత కొరత ఉండదని యేమీ లేదు. మామూలుగా వుండే కొరత జూన్ ఆఖరుకు సరైన వర్షాలు పడకపోతే మరింత అధికం కాదా అన్న సంగతి కూడా ఆలోచించాలి. ఇంతమటుకు ఎక్కువగా జల విద్యుత్తుపైనే ఆధారపడటంవల్ల వర్షాభావం ఎదురైనప్పుడల్లా విద్యుత్ కొరతకూడా ఎదురవుతున్నది. ఈ కారణంవల్లనె 3వేల మె.వా. విద్యుదుత్పత్తికి సరిపోను జలసంపద వుండి కూడా అది నమ్మకమైన ఆధారంగా లేకుండా పోతున్నది. ఈ పరిస్థితిలో ధర్మల్ విద్యుత్ కేంద్రాలపైనే ఎక్కువగా దృష్టి కేంద్రీకరించక తప్పదు. ఇప్పుడు కొత్తగూడెం, రామగుండం, లాంటి భారీ ధర్మల్ కేంద్రాలు కొన్ని ఉండనే ఉన్నవి. అయితే ఇవి తరచు భగ్నమవడం చేత విద్యుత్ కొరతతో బాధ పడవలసి వస్తున్నది. కేవలం యంత్ర లోపాలేగాక మానవ వైఫల్యం కూడా కొంత ఉండకపోదనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దుకుంటూ బొగ్గు సంపద పుష్కలంగా ఉండటంచే మరికొన్ని ధర్మల్ కేంద్రాలను కూడా నెలకొల్పుకోగలిగితే జలవిద్యుత్ కొరత సమస్య కావలసిన పనిలేదు. విద్యుత్తు కోసం వారినీ వీరినీ ప్రాధేయపడవలసిన అవసరం కూడా ఉండదు.

నగరవార్తలు

పరిశ్రమల స్థాపనలో నిరుద్యోగ ఇంజనీర్లకు శిక్షణ

ఇంజనీరింగులో డిగ్రీలు,డిప్లొమాలు పొంది నిరుద్యోగులుగా ఉన్నవారికోసం నగరంలోని లఘుపరిశ్రమల సేవాసంస్థవారు వచ్చేనెల 1వ తేదీనుంచి పరిశ్రమల స్థాపనలో శిక్షణ కోర్సు ఒకటి నిర్వహిస్తున్నారు. మూడు నెలలపాటు సాగే ఈ కోర్సుకు హాజరయ్యే అభ్యర్థులకు స్టైఫండు ఇస్తారు. ఇది పూర్తికాలపు శిక్షణ కోర్సు.

సైదాబాదు కాలనీలో శ్రీమద్రాయణ ప్రవచనము

సైదాబాదు కాలనీ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన ఆవరణములో ఏప్రిల్ 25 నుండి మే నెల 3వ తేదీ వరకు ప్రతి రోజూ సాయంకాలం 7 గం.లకు శ్రీ జగద్గురు శృంగేరీ మహాసంస్థాన విద్వాంసులు బ్రహ్మశ్రీ మల్లాది చంద్రశేఖరశాస్త్రి శ్రీమద్రామాయణోపన్యాసములు ఏర్పాటు చేయాయి.

వైద్య ఉద్యోగుల నిరసన

యూనియన్‌కు గుర్తింపును తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు చేయడాన్ని గట్టిగా ఖండిస్తూ నగరంలోని ఆస్పత్రుల ఉద్యోగుల సర్వసభ్య సమావేశం తీర్మానించింది. ఉత్తర్వును ఉపసంహరించు కోవాలని, చాలా కాలంగా అపరిష్కృతంగా వున్నకోర్కెలను వెంటనే పరిష్కారంచేయాలని కోరుతూ ఈ నెల 30వ తేదీన ఆరోగ్యశాఖ మంత్రి ఇంటి ముందు 'మార్చ్' జరపాలని సమావేశం నిర్ణయించింది.

సికింద్రాబాద్ యువజన సమాఖ్య ప్రథమసభ

సికింద్రాబాద్ యువజన సమాఖ్య ప్రథమ మహాసభ మొన్న బూరుగు మహాదేవ హాలులో జరిగింది. శ్రీయుతులు మల్లయ్య టి. నర్సింగరావు, మోహన్ సభకు అధ్యక్షులుగా వ్యవహరించారు. శ్రీ ఏ. జయప్రకాశ్ స్వాగతం చెప్పారు. శ్రీ కె. రామిరెడ్డి ప్రారంభోపన్యాసము గావించారు. శ్రీ జి. రాజయ్య, శ్రీ డి. నరసింహారావు నివేదికలు సమర్పించారు. శ్రీ లక్ష్మీదాసు ఉపన్యసించారు.

సమావేశంలో క్రిందివారిని కార్యవర్గానికి ఎన్నుకున్నారు, అధ్యక్షులు శ్రీ మల్లయ్య, ఉపాధ్యక్షుడు శ్రీ మోహన్. కార్యదర్శి శ్రీ రాజయ్య, సహకార్యదర్శి శ్రీ నర్సింగ్ రావు, కోశాధికారి శ్రీ రాహుల్‌జి, సభ్యులు శ్రీయుతులు వేణుగోపాల్, నారాయణ రెడ్డి, కుమారి, కె. సత్యనారాయణ బిక్షపతి, సత్యనారాయణ.

సమావేశం కొన్ని తీర్మానాలు చేసింది.

మాడూరిసమస్య

కాలేజి లేదు

(10 రు. బహుమతి పొందిన లేఖ)

హుజూరాబాద్ పేరు పొందిన పూరు. మాకు డిగ్రీ కాలేజి లేక పోవటం కొరతగా ఉంది.

ఎం. నరసయ్య, కేర్ స్పాన్‌టియుల్, హుజూరాబాద్, కరీంనగర్.

కల్లూరు కొరత

14000 నేల జనాభా కల మా కల్లూరికి గ్రంథాలయంలేదు.

పాటంపెట్టి ఆదినారాయణ, సోడా షాపు, సెయిల్‌రోడ్, కల్లూరు, నరసాపురం తాలూకా, ప.గో.జి.

దుళ్ళ సమస్య

మా పూరు చుట్టుపక్కల పదిపూళ్ళకి సెంటరు. జనాభా 5000. మాకు బస్సు సెల్టరులేదు.

ఉర్రి సత్యనారాయణ, దుళ్ళ పయాయేడిద, రాజమండ్రి తాలూకా,రు.గో.జి

దేవరకొండలో భూదానజ్యోతికి ఘనస్వాగతం

దేవరకొండ, ఏప్రిల్ 27:భూదానజ్యోతికి నందరాది ప్రజలు నిన్న ఘనమైన స్వాగతమిచ్చారు. శ్రీయుతులు నుందడి రంగారెడ్డి, గుడుగంటి అచ్చయ్య వీరికి నాయకత్వం వహించారు. ఉదయం పాద యాత్రికులు గ్రామంలో ప్రముఖ లైన నవ యువకులను మహిళలను, పెద్దలను కలసి దేశ పరిస్థితులను గూర్చి చర్చలు జరిపారు. భూదాన ఉద్యమం పామఖ్యాన్ని వివరించారు. సాయంత్రం జరిగిన బహిరంగసభలో ఆంధ్రప్రదేశ్ భూదానయజ్ఞ బోర్డుఉపాధ్యక్షులు శ్రీ గాంధుజీ మాణికారావు మాట్లాడుతూ భూదాన ఉద్యమంయొక్క పూర్వాపరాలను విశదీకరించి ప్రభుత్వంవారు అమలు పరుస్తున్న భూసంస్కరణ శాసనాన్ని జయప్రద మొనర్చి అర్థిక స్వాతంత్ర్యం వమ్ముపోకుండ దోహదం చేయాలని భూస్వాములకు విజ్ఞప్తి చేశారు.

8 కొత్తబస్సుమార్గాలు: తమిళనాడు ఆంధ్రప్రదేశ్ ఒప్పందం

మద్రాసు, ఏప్రిల్ 29 : తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ నిన్న నిక్కడ చేసుకున్న వప్పందాన్ననుసరించి వచ్చే జూన్ మధ్యనుంచి నాలుగు కొత్త అంతర్‌రాష్ట్ర రహదార్లలో బస్సులను నడపుతాయి.

తమిళనాడు రవాణా మంత్రి శ్రీ రామచంద్రన్, ఆంధ్ర ప్రదేశ్ రవాణా మంత్రి శ్రీ చొక్కారావు ఈ వప్పందంపై సంతకాలు చేశారు. ప్రస్తుతం 8 వేల కి. మీ. దూరం మేరకు నడుస్తున్న బస్సులు ఇక ఖంచి 10 వేల కి. మీ. దూరం వుండగల ప్రాంతంలో తిరుగుతాయి.

శ్రీ రామచంద్రన్ విశేషరులతో మాట్లాడుతూ తమిళనాడు నడిపే కొత్త బస్సు మార్గాల గురించి చెప్పారు. అవి:

మద్రాసు— నగరి (పొన్నేరి మీదుగా) బెంగుళూరు—తిరుపతి (తిరుత్తని మీదుగా) మహాబలిపురం—తిరుపతి., మద్రాసు—నగరి, (తడ మీదుగా)

ఇక ఆంధ్రప్రదేశ్ నడిపే బస్సులు తిరిగే మార్గాలు ఇవి:

కడప—మద్రాసు, సంద్యాల—మద్రాసు, తిరుపతి—రామేశ్వరం, తిరుపతి—తిరువన్నామలై.

ఇవిగాక రెండు రాష్ట్రాలు కూడా మద్రాసు—శ్రీహరికోట మార్గంలో బస్సులు నడుపుతాయని చెప్పారు.

జనతా సంఘటన: మొరార్జీపై ఉమాశంకరజోషీ నిశితవిమర్శ

అహమదాబాద్, ఏప్రిల్ 29: గుజరాత్ లోక్‌సంఘర్ష సమితి ప్రముఖ సభ్యుడు శ్రీ ఉమాశంకర్ జోషి (సం. పి.) నిన్న నిక్కడ విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ శ్రీ మొరార్జీదేశాయి నాయకత్వాన జనతా సంఘటన ఏర్పాటును తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో సి రమయిన, లోపాలులేని ప్రభుత్వ పాలన నేర్పరచడానికి సమితి చేస్తున్న కృషికి ఇది భంగకరం కావచ్చునని సూచించారు. ఈ జనతా సంఘటన కేవలం పార్టీ అభ్యర్థులనే నిలుపుతుందని ఇది ఆత్మవంచనకు తిరుగులేని నిదర్శనమని అన్నారు.

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో సమిష్టిగా ఒకే చిహ్నం పెట్టుకుని పోటీ చేయడానికి మొరార్జీ నిరాకరించారని, ఎన్నికల అనంతరం సమన్వయ సంఘం ఏర్పాటును కూడా ఆయన వ్యతిరేకించారని చెప్పారు. ఇదంతా చూడగా మొరార్జీ తమ పాత కాంగ్రెసు పార్టీనే తమ చిహ్నం ద్వారానే రంగంలోకి దింపాలని ఉద్దేశిస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. సమితిలో చేరే భిన్న రాజకీయ పక్షాలు తమ తమ అభ్యర్థులను నిలుపుకుని మిగిలిపోయిన స్థానాలను సమితికి వదలడం జరిగితే అది అసంభవమయిన ప్రతిపాదనగా కనుపిస్తోందన్నారు. నవనిర్మాణ ఉద్యమం పాతకాంగ్రెసుకు లేదా మరే ఇతర పార్టీకి అధికారంలోకి రావడానికి దోహదం చేయలేదని వివరించారు.

భూస్వామ్య లక్షణాలు గల సంఘటనను మొరార్జీ ఏర్పాటు చేశారని, ఎన్నికలయాక తేలికగా దానికి నస్తి చెప్పడం వారి ఉద్దేశమై వుంటుందని అన్నారు.

శ్రీ జయప్రకాష్ నారాయణ్‌తో నిన్న ఢిల్లీలో కొందరు ప్రతిపక్షాల నాయకులు జరిపిన చర్చలలో రానున్న గుజరాత్ ఎన్నికల ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. జనసంఘం అధ్యక్షుడు ఎల్. కె. అద్వాని, డి. ఎం. కె. నాయకుడు ఎరా చెజియన్, సోషలిస్టు నాయకులు జార్జి ఫెర్నాండెజ్, మధులిమాయే, ఎన్. జి. గోరే, దండావతే ప్రభృతుల కలుసుకుని మాట్లాడారు.

ఇటీవల మృతి చెందిన ప్రముఖ జర్నలిస్టు ఒంప్రకాష్ దీపక్ ఇంటికి శ్రీ జయప్రకాష్ నిన్న సాయంత్రం స్వయంగా వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

"ఈ కాలపుపిల్లలు"

ఎలా ఉన్నారు? వాళ్ళ మనోభావాలు ఎలా ఉంటాయి? విద్య, విదేయతల పట్ల ఎంత ఆసక్తి ప్రదర్శిస్తున్నారు? ఈ ప్రశ్నలకు సమాధానం లభించే విధంగా అనంతలక్ష్మి కంబైన్స్‌వారి "ఈ కాలపు పిల్లలు" చిత్ర కథ తయారైంది. దర్శకుడు పి. లక్ష్మీదీపక్ ట్రీట్‌మెంట్ బాగా వచ్చింది.

ప్రముఖ నవలా రచయిత్రి మాదిరెడ్డి సులోచన రాసిన "భిన్న ధృవాలు" "ఈ కాలపు పిల్లలు" చిత్రానికి మూలం. జూనియర్ ఆర్టిస్టు సత్యానంద్ పదునైన మాటలను సమకూర్చారు.

ఈ చిత్రంలో కాలేజీ అమ్మాయిగా ప్రభ నటిస్తున్నది. ఈ గెటప్‌లో ఎంత ఆకర్షణ అగుపిస్తున్నదో చూశారా? ఈమెకు జతగాడు రామకృష్ణ.

ఇప్పుడిప్పుడే ప్రజల అభిమానాన్ని ఆర్జిస్తున్న ప్రభకు యీ అమ్మాయి పాత్ర పెద్ద పేరును తేగలదన్న నమ్మకం దర్శకుడు దీపక్‌కు ఎంత ఉన్నదో, నిర్మాత భాస్కరరావుకుకూడా అంతే ఉంది. ప్రభ ఈ పాత్రను బాగా పోషించగలదు. వర్తు ఉన్నది గనుక.

ఫలం

30-4-1975 బుధవారం

శకం సం. 1897 వైశాఖమాసం 10

మేషం:—మీ కార్యక్రమాల్లో అనుకూలత లభిస్తుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు.

వృషభం:—ప్రయోజనం లేని శ్రమ కలుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది.

మిథునం:— నూతన వ్యవహారాలు లాభించగలవు. కుటుంబ కార్యక్రమాలు బాగుంటాయి.

కర్కాటకం:—ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కావలసి వస్తుంది. సాటివారితో వాద ప్రతివాదాలు తగవు.

సింహం:—వృత్తి వ్యాపారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యానైపుణ్యానికి రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

కన్య:—మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది.

తుల:—కోర్టు వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృశ్చికం:—వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుస్తుంటారు. నూతన వ్యవహారాలు బాగుంటాయి.

ధనుస్సు:—అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణాలు ఫలించగలవు.

మకరం:—సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలు. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

కుంభం:—రావలసిన డబ్బు అందగలదు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

మీనం:—స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

--మహేష్.

బాలకాండం

యామినీలాల పద్మనాభశాస్త్రి

23 వ సర్గ

పత్రాశ్రమపదం పుణ్యం
ఋషీణాం భావితాత్మనాం
బహువర్ష సహస్రాణి
తత్యజాం పరమం తపః 6

గంగా సరయూ నదులు కలిపేచోట ఒక పుణ్యాశ్రమాన్ని చూశారు. అక్కడ ఎందరో మహర్షుల కొన్నివేల సంవత్సరాల సంచితపుణ్యచేసిన జాడలుకనిపిస్తున్నాయి.

తం దృష్ట్వా పరమప్రీతః
రాఘవే పుణ్యమాశ్రమం
పూజయతు స్తం మహాత్మానం
విశ్వామిత్ర మిదం వచః 7

కస్యాయ మాశ్రమః పుణ్యః
కశ్చైనమ్మన్ వసతే పుమాన్
భగవన్ ! శ్రోతు మిచ్ఛావః
పరం కౌతూహలం హి నః 8

ఆ పుణ్యాశ్రమాన్ని చూసి మహాత్మా! ఆశ్రమం ఎవరిది ? ఇక్కడ నివసిస్తున్న వారెవరు ? తెలుసుకోవాలనివాలాకుతూహలం ఉన్నాము. అని గురువుగారిని అడిగారు.

తయో స్తద్వచనం శ్రుత్వా
ప్రహస్య మునిపుంగవః
ఆబ్రవీత్ శ్రూయతాం రామ !
యస్యాయం పూర్వ ఆశ్రమః 9

రామలక్ష్మణులు అలా అడగగా విశ్వామిత్రుడు చిరునవ్వు నవ్వి రామా ! వినుము ఈ ఆశ్రమం పూర్వ వృత్తాంతం చెప్తాను అని చెప్ప నారంభించాడు.

కందర్పోమూర్తిమా నాసీత్
కామ ఇత్యుచ్యతే బుధైః
తపస్యంత మిహస్థాణుం
నియమేన సమాహితమ్ 10

